**కథ**

# లాకులు ఎత్తుదాం రండి

బుద్ధి యజ్ఞమూర్తి

**అ**య్యేళ పేపర్లో వొచ్చిన వార్తని పైకి గట్టిగా చదివాడు రామచంద్రుడు.

**"వేటపాలెం, నవంబర్ 5:** నాలుగు రోజులపాటు కురిసిన భారీ వర్షాలకూ, వరద తాకిడికీ వేటపాలెం పరిసర ప్రాంతాల్లోని వేలాది ఎకరాల పంట ముంపునకు గురై లక్షలాది రూపాయల మేర నష్టం సంభవించింది. కొత్త కాలువ డ్రెయిన్‌పై బచ్చులవారిపాలెం పోవడానికి ఇటీవలనే నిర్మించిన వంతెన వరద తాకిడికి కూలిపోయే స్థితికి చేరుకుంది. తోటవారిపాలెం డ్రెయిన్ గట్టుతెగి వరదనీరు కుందేరు ద్వారా వేటపాలెం స్ట్రెయిట్‌కట్ సైఫన్‌కు తోసుకురావడం వల్లనే వంతెనకు నష్టం వాటిల్లిందని తెలుస్తున్నది. గురువారం రాత్రికి ఈ నాటి ఉధృతి పెరిగిపోయి కుందేరు ముంపునకు గురవడంతో పాటు కుందేరు డౌన్‌లో ఉన్న పూరిగుడిసెలు, ఇళ్లు నీట మునిగిపోయాయి..."

"ఎప్పుడన్నా ఇట్టాంటి ఉపద్రవాలు మన వూళ్లలో ఎరిగున్నామంట్రా రాముడూ. వానల్లేక చేలు ఎండిపోవడం చూత్తన్నాం. ఇంకా నాలుగైదు రోజుల్లో కోతలు మొదలుపెడ్దామని అనుకుంటుంగల్నే కుండపోత వానలు కుర్సి చేనంతా నానిపోయి, పాడవడం అప్పుడప్పుడూ చూత్తన్నాం. కానీ ఇట్టా వొరదొచ్చి వొందలు కాదు యేలెకరాలు మునిగిపోవడం యెప్పుడన్నా చూశామంట్రా. అంతా బ్రెమ్మంగారు చెప్పిట్టే జర్గుతోంది" అని ఒక నిట్టూర్పు యిడిశాడు యెంకన్న, బాణం బీడి నోట్లో పెట్టుకుంటా.

"ఇటో బీడీ కొట్టు" అని యెంకన్న దెగ్గిర బీడీ లాక్కుని, ముట్టిచ్చి, గుప్పుగుప్పుమంటా పొగ పీల్చాడు రామచంద్రుడు.

"పేపర్లో కుందేరు సంగతి రాశార్గానీ ఆవేరు సంగతి రాయలేదేంది? ఆవేరు యెట్టా పొంగిపోతందో నిన్న చేల కాడికెళ్లినప్పుడు చూశాం కదా. పైనించి ఇంకా నీళ్లొత్తే మన చేలే కాదు, ఊరుకి ఊరే మునిగిపోద్ది. అప్పుడు మన గతేందో ఆలోచించార్రా" అన్నాడు గంగయ్య, టీ గళాసుని బల్లమీద పెడ్తా.

నిజమేనన్నట్టు తలూపాడు తిరపతి. "అవున్రా. నిన్న పొంగుతున్న ఆవేర్ని చూసినకాణ్ణించి బితుకు బితుకుమంటా ఉంది గుండెకాయ. ఏ చణం ఏమవుద్దోనని రేత్రి కంటి మీద కునుకులేదనుకో. ఆ కొమ్ముర్రు, ఆవేరు కల్సే కాడ లాకులు మొత్తం యెత్తేయ్యకపోతే పెద్ద పెమాదమే. మరి ఈ ఆపీసర్లెందుకు ఆ పని చెయ్యిడం లేదో తెలీడంలా" అన్నాడు.

నల్గురు సావాసగాళ్లూ బూబమ్మ టీ కొట్టుకాడ కూకున్నారు. పొద్దున్నే చెంబు తీస్కుని రైలుకట్ట కాడికెళ్లి వొత్తూ వొత్తూ బాటన యేప్పుల్లతో పళ్లు రుద్దుకుని, ఇంటికెళ్లి మొకం కడుక్కున్నాక, చిన్న బజారు కొచ్చి బూబమ్మ కొట్టుకాడ అరగంటో, గంటో లోకాభిరామాయణం చెప్పుకోందే ఆ రోజు గడవదు ఆ నల్గురికీ.

ఐదు రోజుల్నించీ ఎడతెరిపి లేకుండా వాన కురుత్తుంటంతో ఏ పనీ సాగడం లేదు. వొరిపైరు ఇప్పుడే బాగా ఎదిగి కుంకులేత్తా పచ్చగా కనిపిత్తంది. ఆవేర్కి వొరదొత్తే చేనంతా మురిగిపోద్దనే బయం ఓ పక్కా, ఊరు మునిగిపోద్దనే బయం ఇంకోపక్కా ఆళ్లని పీకుతోంది.

తాగుతున్న బీడీ కొసన కన్పిత్తున్న నుసిని యేలితో రాసి "ఇందాక రైలుకట్టకాడ జక్రయ్య... అదేరా యమ్మార్వో ఆపీసులో పన్జేత్తంటాడే... ఆయన కన్పిచ్చాడు. ఆయనేం జెప్పాడో తెల్సా? ...



లాకులు యెత్తడాన్కి ఆ బలరాంరెడ్డి అడ్డం పడ్తన్నాడంట. యమ్వార్వో 'ఏదన్నా తేడా జర్గితే నా పీకల మీదికొచ్చుద్ది' అని మొత్తుకున్నాట్ట. ఆ యమ్వార్వో అసల్కే పిరికోడు, మెతకోడు. బలరాంరెడ్డంటే ముందుగాల్నే వుచ్చ పోసుకుంటాడు. 'ఏం కాకుండా నేం జూస్కుంటా. నువ్వేం బయపడమాకు. గోలచెయ్యమాకు' అని రెడ్డి యమ్వార్వో బల్లమీద ఇంత డబ్బుకట్ట పడేశాడంట" అని యెంత లావు డబ్బుకట్టో చేత్తో చూపిచ్చాడు యెంకన్న.

"ఆ రెడ్డికి ఏం పోయేకాలం. డబ్బు మదంతో కన్నూ మిన్నూ కానడం లేదట్టుంది. అయినా అట్టా ఎందుకు జేత్తున్నాడూ? ఆ యమ్వార్వో మాత్తరం డబ్బుకి అట్లా అమ్ముడు పోడమేనా. ఊరు వల్లకాడైనా పర్లేదా" అన్నాడు తిరపతి ఆవేశపడ్తా.

"లేదులేరా. యమ్వార్వో ఆ డబ్బు తీస్కోడానికి బయపడి, ఆటిని యెనక్కి ఇచ్చేసి "నా మీదికి రాకుండా చూడు రెడ్డీ"

**జబ్బార్ లేని బాదని గుండెల్లోనే దాచుకుని ఎప్పట్లా టీ కొట్టుని నడపాలనే నిర్ణయించుకుంది. చిన్నోణ్ణి బడికి పంపుతా, పెద్దోణ్ణి తనకి సాయంగా కొట్లో పెట్టింది. జబ్బార్ పోయిన ఎనిమిదేళ్లకి అంటే రెండేళ్ల క్రితం ఆవేరు కాడ ఎకరం చేసుకొంది బూబి... బూబమ్మ.**



అన్నాట్ట" చెప్పాడు యెంకన్న.

బల్లమీద టీ గళాసులు తీస్తా "ఏం తిర్పతీ. మరీ ఇంత అమాయకుడివైతే ఎట్టా? కాల్వ కిందున్న యాభై ఎకరాల చేలూ ఆ రెడ్డియ్యే కదా" అంది బూబమ్మ.

రోజూ ఆ నలుగురు సావాసగాళ్ల కబుర్లల్లో మద్దిమద్దిన కల్పిచ్చుకుని మాట్టాడ్డం ఆమెకి అలవాటే. ఆ నలుగుర్లో ఏ రోజు ఎవరు కన్పిచ్చకపోయినా వాళ్ల ఆరాలు తీస్తుంటుంది.

చిన్న బజార్లో ఇరవై ఏళ్ల క్రితం ఆమె మొగుడు జబ్బార్ ఆ టీ కొట్టు పెట్టాడు. అప్పుడది చిన్నబంకు మల్లే ఉండేది. అప్పటికింకా వాళ్ల పెళ్లి కాలేదు. అప్పట్లో అది జబ్బార్ టీ కొట్టే. పెళ్లయ్యాక కొద్ది కాలం దాకా ఇంట్లో బీడీలు చుడతా వొచ్చింది మెహబూబి. ఆ పనిమీదొచ్చే సంపాదన మరీ తక్కువవడం, జబ్బార్‌కి కొట్లో ఊపిరాడకపోతుంటంతో బీడీల పని మానేసి, కొట్లోకి మొగుడికి సాయంగా వొచ్చింది.

అంతే! జబ్బార్ టీ కొట్టుకొ ఆమెనే గిరాకీ పెరిగిపోయింది. అందుకు కారణం , బూబి అందం మాత్రమే కాదు. ఆమేసే ఇడ్లీలు కూడా. నోట్లో యేస్కుంటే లటుక్కున కరిగిపోయే ఆ ఇడ్లీల రుచి అట్టాందిది. అప్పట్నించీ జబ్బార్ టీ కొట్టు కాస్తా బూబమ్మ టీ కొట్టుగా మారిపోయింది.

బూబి అంటే జబ్బార్‌కి ప్రాణం. అందుకని జనం 'బూబమ్మ టీ కొట్టు" అని పిలుత్తుంటే అతడేమీ బాదపడలేదు. బూబికి ఇద్దరు మగపిల్లలు పుట్టారు. చిన్నోడికి ఆరేళ్లప్పుడు పసికిర్లొచ్చి చచ్చిపొయ్యాడు జబ్బార్. ఇంట్లో ముసలి అత్త, ఇద్దరు పిల్లల్లో కుటుంబానికంతా బూబే ఆధారమయ్యింది.

జబ్బార్ లేని బాదని గుండెల్లోనే దాచుకుని ఎప్పట్లా టీ కొట్టుని నడపాలనే నిర్ణయించుకుంది. చిన్నోణ్ణి బడికి పంపుతా, పెద్దోణ్ణి తనకి సాయంగా కొట్లో పెట్టింది. జబ్బార్ పోయిన ఎనిమిదేళ్లకి అంటే రెండేళ్ల క్రితం ఆవేరు కాడ ఎకరం చేసుకొంది బూబి... బూబమ్మ.

"ఈసారి నీ చేను ఏపుగా కళకళలాడ్తంది కదా బూబమ్మా. కనీసం నలబై బత్తాలన్నా అయ్యేట్టుంది. మాయి ముప్పై బత్తాలైతే గొప్పే. మొత్తాన్కి నీ చేనిలో బంగారం పండుతోంది" అంటా మెచ్చుకున్నాడు రామచంద్రుడు.


"నువ్వట్టా పరాచికానికి అంటావ్‌గానీ నేనెంతటిదాన్ని. నాకుంది వొకటే ఎకరం. మీ అందరికీ నాలుగైదు ఎకరాలున్నాయి కదా రాముడూ".

"అయితేనేం బూబమ్మా. మా కంటే నీ బతుకే బాగుంది. ఓ పక్క కొట్టు బ్రెమ్మాండంగా నడుత్తుంటే ఇంకోపక్క యేడాదికి సరిపడా గింజలు ఇంటోకి వొత్తున్నాయ్. నీకిద్దరూ కొడుకులేనాయె. కర్చేముంది. మా సంగతి జూడు. అందరికీ ఆడపిల్లలున్నారు. ఆళ్లకి పెళ్లిళ్లు చేయాలంటేనే గుండెలు గుబుగుబలాడిపోతున్నాయ్. నాకు కొడుకు ఉన్నాడన్నమాటేగానీ మీ పెద్దాడిలా పనికొచ్చేవోడు కాదు. సావాసగాళ్లతో బలాదూర్ తిర్గడమే" అంటా నిట్టూర్చాడు రామచంద్రుడు.

"రాముడు చెప్పింది అచ్చరాలా నిజం" అంటూ టక్కున ఆపాడు యెంకన్న, రొప్పుతా రోత్తా ఆడికొచ్చిన శేషుని ఆశ్చర్యంగా చూత్తా.

"ఏందిరా. ఆడ కాల్వ పొంగి... పొలాలన్నీ మునగతా... ఉంటే ఈడ కూకొని కులాసాగా... కబుర్లాడతన్నారా" అన్నాడు శేషు రొప్పుతానే.

"నిజమేనంట్రా శేషూ నువ్వు జెప్పేది" అని తిరపతి లేచి అదేమైనుగా




రైలుకట్టేపు లగెత్తాడు.

"నేను మిగతా మనోళ్లకి కూడా చెప్పొత్తా. మీరు ముందు కాల్వకాడికి పదండి" అని శేషు ఆళ్ల ఈదేపు లగెత్తితే అక్కడున్నోళ్లంతా రైలు కట్టేపు లగెత్తారు.

"అబ్బీ నువ్వీడ కొట్టు చూస్కుంటా ఉండు. నేను మన చేని కాడకెళ్లొత్తా. ఎట్టా ఉందో యేమో" అని కొడుక్కి పురమాయిచ్చి చీరకొంగుని నడుంకి బిగించి, కంగారుగా గబగబామని నడిచింది బూబమ్మ.

***

కొమ్మూరు, ఆవేరు కాల్వలు కలుత్తున్న లాకులకాడ వొకటే గొడవ. సంతరావూరు జనమంతా ఆడే ఉన్నట్టుంది. అప్పటికే ఆవేరుకి గండ్లు పడి వొరదనీళ్లు రొంపేరులోకి పోతున్నాయి. ఆవేరు పక్కనున్న చేలల్లోకి నీళ్లపోతా పైరు సగంపైగా మునిగింది. కాసేపట్లో చేనంతా మునిగిపోయేట్టు కనిపిత్తా ఉంది. రైతులంతా పట్టుబట్టి లాకులు కొద్దిగా ఎత్తారు గానీ వొరద ఆగడం లేదు. కొమ్మూ రు కాల్వ పైనుంచి నీళ్లు అదే మైనుగా వొత్తున్నాయ్.

"లాకులు మొత్తం ఎత్తితేగానీ నీళ్లు అదుపులోకి రావు. లేదంటే మన చేలే కాదు ఊరు ఊరంతా మునిగిపోద్ది. వల్లకాడవుద్ది. నిండా మునిగాక జేత్తానికేం ఉండదు. లాకులు ఎత్తేద్దాం రండ్రా" అనరిచాడు గంగయ్య.

"రేయ్ ఎందుకురా తెగ తొందరపడ్తన్నారు? రేత్రి నుంచీ వానలేదు. కొత్తగా వొరద నీళ్లు వచ్చేదేం ఉండదు. కొమ్మూరు పైనున్న నీళ్లు వొత్తున్నాయంతే. కాసేపాగితే ఆ నీళ్లు ఆగిపోతాయ్‌లే. అంతా మీ కంగారే గానీ బయపడాల్సిందైతే ఏం లేదు. నేం జెబ్తున్నాగా" అని అబయం ఇయ్యబోయాడు బలరాంరెడ్డి.

"రెడ్డయ్యా. నువ్వట్టా ఎందుకంటన్నావో మాకు తెల్సులే. లాకులు ఎత్తేత్తే నీళ్లు నీ చేల్లోకి పోయి చేని మునిగిద్దనే కదా నీ ఎత్తు. నీ వొక్కడి కోసం ఊర్నే బలి పెడ్తావా ఏందీ" -ఆ మాటలంది బూబమ్మ. ఆమె వొక కొరకొరా చూశాడు రెడ్డి.

"బూబమ్మా సరిగ్గా చెప్పావ్... రెడ్డయ్యా. లాకులు ఎత్తకపోతే మొదటికే మోసం వొచ్చుద్ది. లాకులు ఎత్తితే ఈ నీళ్లన్నీ కొత్త కాల్వకీ, అట్నించి సముద్రం కాడికీ పోతాయనీ, ఈ మద్దిలో ఈ నీళ్లు పారేది ఒక్క నీ చేనిలోనేననీ మాకందరికీ తెల్సు. అదే లాకులు ఎత్తకపోతే యేలెకరాలు మునిగిపోతాయ్. నీళ్లు ఊర్ని ముంచేసినా ముంచేత్తాయ్. నీ కోసం ఊర్ని బలి పెట్టలేం" అన్నాడు గంగయ్య. బూబమ్మ మాటలు అతడిలోనూ రెడ్డిని ఎదిరిచ్చాలనే బలాన్నిచ్చాయ్. పళ్లు పటపటమని కొరికాడు రెడ్డి. ఊళ్లో పెద్ద మోతుబరినైన తన్ని ఆ సామాన్యులు లెక్కచెయ్యకపోడం, తనకు బుద్దులు చెప్పడం ఏమాత్రం నచ్చలేదు.

'నే తల్చుకుంటే ఈనా కొడుకుల్ని ఇక్కడే చంపిపారేయనా' అనుకున్నాడు మనసులో. 'చేతిలో తుపాకీ ఉంటే దడదడా అందర్నీ పిట్టల్ని కాల్చినట్టు కాల్చిపారేద్దును' అని కూడా అనుకున్నాడు.

"ఏందిరా మీరనేది. చెబ్తుంటే అర్థం కావడంలా. వాన ఆగిపోయింది కదా. ఎందుకు బెదిరిపోతున్నారు పిరిగ్గొడ్డుల్లా. జూత్తంటే మీ అందరికీ నా మీద కచ్చిగా ఉన్నట్టుంది. నా చేనంతా నాశినమవుతుంటే జూద్దామని ఆశపడ్తన్నట్టున్నారు. లేపోతే ఎందుకు లాకులు ఎత్తెయ్యాలని ఒహటే అంత ఉబటాటం? ఊళ్లో మీ ఇళ్లేనా... నా ఇల్లు లేదా. ఊరు మున్గితే నా ఇల్లు మునక్కుండా నీల్లుతా ఉంటదా ఏం. అయినా మీలా నేను బయపడ్తన్నానా?" అనరిచాడు పంచెని బిగించి కట్టుకుంటా. అంతలోపట్నే అక్కడున్నోళ్లంతా చూత్తుండగాల్నే వొరదనీళ్లు కాల్వ కట్టమీదికి వొచ్చాయి. ఇంకొక్క అంగుళం, రెండంగుళాల నీళ్లొత్తే కట్ట తెగిపోడం ఖాయం. రెండు పక్కలా ఉన్న చేలు మునిగిపోవడమూ ఖాయమే.

ఇంక ఉగ్గబట్టలేకపొయ్యాడు తిరపతి. "ఏందిరా అంతా దిష్టిబొమ్మల మల్లే నిలబడ్డారు, నీళ్లట్టా కట్టమీదికి వొచ్చేతుంటే. మనమెవరికీ బయపడాల్సిన పన్లేదు. మన చేల్ని మనం కాపాడుకోవాల్ని, వొద్దా... మన ఊర్ని మనం రచ్చించుకోవాల్నా, వొద్దా?" అని కేక బెట్టాడు.

అందర్లోనూ ఆవేశం కలిగిచ్చాయి ఆ మాటలు. గమనిచ్చాడు రెడ్డి. "రేయ్ ఏ నా కొడుకన్నా వొక్కడుగు ముందుకేత్తే నరికేత్తా" అన్నాడు రెడ్డి చేతిలో ఉన్న కర్రతో బెదిరిత్తా, గుడ్లు ఉరుమురిమి చూత్తా.

"ఏందయ్యా నువ్వు నరికేది. ఎంత మందని నరుకుతావేంది. ఓ పక్క ఊరు మునిగిపోయేట్టుందే... నువ్వసలు మడిసివేనా? రండయ్యా రండి... ఇంకా చూత్తా నిల్చుంటే కట్టకి గండ్లు పడిపోతాయ్. లాకులు ఎత్తేద్దాం రండి" అంటానే చీరని గోచీలా



బిగించి కట్టి, లాకులు కాడికి వొక్క ఉదుట్న దూకింది బూబమ్మ. దాంతో అక్కడున్న అందర్లోనూ వొకటే ఆవేశం, ఉద్రేకం. బలరాంరెడ్డిని ఎదిరిత్తా ఒక ఆడది... టీ కొట్టు బూబమ్మ, అట్టా తెగిచ్చి లాకుల కాడికి యెళ్తుంటే ఆళ్ల నెత్తురు సలసలా మరిగిపోయింది. చేతకానోళ్లలా నిల్చోలేకపొయ్యారు.

"ఓ..." అంటా అరుత్తా అంతా ఆమైనే వొక్కసారిగా లాకుల కాడికి చెంగు చెంగున దూకారు. బలరాంరెడ్డీ, అతని మనుషులూ ఆ ఉప్పొంగుతున్న జన ప్రవాహాన్ని జూత్తా కదలక మెదలక అట్టాగే నిల్చుండిపొయ్యారు. సరిగ్గా అప్పుడే జీపు లోంచి దిగిన ఎమ్మార్వో రెడ్డి మొహం వొంక జూత్తా సన్నగా నవ్వుకున్నాడు.

**"ఏందయ్యా నువ్వు నరికేది. ఎంత మందని నరుకుతావేంది. ఓ పక్క ఊరు మునిగిపోయేట్టుందే... నువ్వసలు మడిసివేనా? రండయ్యా రండి... ఇంకా చూత్తా నిల్చుంటే కట్టకి గండ్లు పడిపోతాయ్. లాకులు ఎత్తేద్దాం రండి" అంటానే చీరని గోచీలా బిగించి కట్టి, లాకులు కాడికి వొక్క ఉదుట్న దూకింది బూబమ్మ.**

## లోయర్ డివిజన్ క్లర్కులు

భారత రక్షణ మంత్రిత్వశాఖ విభాగం ఇ.ఎం.ఇ. రికార్డ్ (సికింద్రాబాద్) లోయర్ డివిజన్ క్లర్క్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

**అర్హతలు :** టెన్త్ లేదా తత్సమాన అర్హత ఉండాలి. టైప్‌రైటింగ్ స్పీడ్ నిమిషానికి 30 పదాలు (ఇంగ్లీష్) 25 పదాలు (హిందీ) ఉండాలి. వయసు 18 నుంచి 25 సంవత్సరాల మధ్య ఉండాలి. **చివరి తేదీ :** మే 22. చిరునామా : Commanding Officer, EME Records, Trimulgherry, Secunderabad-500021.

## ఏపీఎస్ ఆర్టీసీలో డ్రైవర్లు

ఏపీఎస్ ఆర్టీసీ రంగారెడ్డి రీజియన్‌లో కాంట్రాక్ట్ ప్రాతిపదికన డ్రైవర్ పోసులను భర్తీ చేసేందుకు అర్హులలైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు కోరుతోంది.

**ఖాళీలు: 235**: ఎంపిక విధానం: దరఖాస్తుల స్క్రూటినీలో ఎంపికైన అభ్యర్థులకు డ్రైవింగ్ టెస్ట్ ఉంటుంది.

**అర్హత:** 1. 18నెలలకు తక్కువ కాకుండా, హెచ్‌పీఎంవీ, హెచ్‌జీవీ లేదా ట్రాన్స్ పోర్ట్ వెహికల్ డ్రవింగ్ కోసం చెల్లుబాటయ్యే లైసెన్స్ ఉండాలి.

2. ఒక ప్రాంతీయభాష (తెలుగు లేదా ఉర్దూ) చదవగలిగి, రాయగలిగి ఉండాలి..

3. 160 సెం.మీ కంటే తక్కువ ఎత్తు ఉండకూడదు. వయసు 25-35 ఏళ్ల మధ్య ఉండాలి.

ఎస్సీ, ఎస్టీ, బీసీలకు అయిదేళ్ల సడలింపు. ఉంటుంది.

దరఖాస్తులు: దరఖాస్తులను ఏపీఎస్ ఆర్టీసీ రంగారెడ్డి రీజయన్‌లోని అన్ని డిపోల వద్ద విక్రయిస్తారు. రూ.25 చెల్లించి నేరుగా దరఖాస్తు పొందవచ్చు. (దరఖాస్తులను రంగారెడ్డి రీజియన్లో మాత్రమే విక్రయిస్తారు. అయితే రాష్ట్రవ్యాప్తంగా ఎవరైనా దరఖాస్తు చేయవచ్చు)

ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్ఛేంజ్ స్పాన్సర్ చేసిన అభ్యర్థులు కూడా తప్పనిసరిగా దరఖాస్తు చేయాలి. దరఖాస్తు కొనుగోలు చేసిన సేల్ కౌంటర్లలోనే దరఖాస్తు ఫీజు కింద రూ.50 చెల్లించాల్సి ఉంటుంది. పూర్తి చేసిన దరఖాస్తు ఫారాన్ని కొనుగోలు చేసిన డిపో మేనేజర్ కార్యాలయంలోనే దాఖలు చేయాలి.

**స్థానిక అభ్యర్థులకు:** స్థానిక అభ్యర్థులు హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాలో నివాసం ఉన్నట్లు నిర్దేశించిన రెవెన్యూ అధికారితో ధృవీకరణ పత్రాన్ని దరఖాస్తుతో పాటు జతచేయాలి.

దరఖాస్తు దాఖలు చేసేందుకు **చివరితేదీ: మే 10**

వెబ్‌సైట్: www.apsrtc.gov.in ,కార్పొరేట్ మెయిల్: info@aps

## బీఈఎల్‌లో ప్రొబేషనరీ ఇంజనీర్లు, ఆఫీసర్లు

భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ (బీఈఎల్) ప్రొబేషనరీ ఇంజనీర్లు , ప్రొబేషనరీ ఆఫీసర్ల పోస్టుల భర్తీ కోసం అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరుతోంది.

ప్రొబేషనరీ ఇంజనీర్లు - 153 ఖాళీలు అర్హతలు : బీఈ/బీటెక్, బీఎస్సీ ఇజనీరింగ్‌లలో మొదటిశ్రేణి ఉత్తీర్ణత.

ప్రొబేషనరీ ఆఫీసర్లు -5 ఖాళీలు (హెచ్.ఆర్.విభాగంలో)

అర్హతలు: హెచ్.ఆర్.ఎం./ పర్సనల్ మేనేజ్‌మెంట్ అండ్ ఇండస్ట్రియల్ రిలేషన్స్‌లో ఎం.ఎస్.డబ్ల్యు/ఎం.బీఏ/ పీజీ/

# జాబ్స్... జాబ్స్... జాబ్స్

పీజీడిప్లొమా (రెండేళ్లు)ల్లో మొదటిశ్రేణి ఉత్తీర్ణత.



దరఖాస్తు : ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేయాలి దరఖాస్తు ప్రింట్‌వుట్‌తో పాటు Bharath Elecronics Limited (న్యూఢిల్లీ) పేరిట రూ. 500కు డీడీ తీసి పంపాలి.

ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసేందుకు **చివరితేదీ : మే 14**

వెబ్‌సైట్: http//:specialtest.inbet 2010/defauitnext. htm

## ఓఎన్జీసీ

దేశంలోని అత్యంత ప్రతిష్ఠాత్మక సంస్థలో ఒకటైన అయిల్ అండ్ నేచురల్ గ్యాస్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఓఎన్జీసీ) సంస్థ గ్రాడ్యుయేట్ ట్రయినీలను భారీగా రిక్రూట్ చేసుకోనుంది. వివిధ విభాగాల్లో మొత్తం 419 పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. ఇంజనీర్స్ /జియో సైంటిస్ట్స్ /ఎంబీయే/సీఏ తదితర అర్హతలున్న అభ్యర్థులను క్లాస్-1 ఎగ్జిక్యూటివ్ (ఈ1) స్థాయిలో కింది విభాగాల్లో నియమించనుంది. డ్రిల్లింగ్. మెకానికల్, ఇన్‌స్ట్రుమెంటేషన్, ప్రొడక్షన్, ఈ అండ్ టీ, సివిల్, సిమెంటింగ్, కెమిస్ట్రీ జియాలజీ, జియో ఫిజిక్స్, రిజర్వాయర్ ఫైనాన్స్ అండ్ అకౌంట్స్, ప్రోగ్రామింగ్ అండ్ సెక్యూరిటీ.

వారికి 24,900-50,500 గ్రేడ్ పే చెల్లిస్తారు. వార్షికంగా మూడు శాతం ఇంక్రిమెంట్లు వర్తిస్తాయి. ఇంకా. కెఫెటేరియా అప్రోచ్ కింద బేసిక్‌లో 47 శాతం అలవెన్సు పొందేందుకు వారు అర్హులు. డీఏ/హెచ్‌ఆర్‌ఏ, కంపెనీ అకామడేషన్, కంట్రిబ్యూటరీ ప్రావిడెంట్ ఫండ్, కన్వేయన్స్ మెయింటెన్స్, పీఆర్‌పీ, మెడికల్ ఫెసిలిటీ, గ్రాట్యుటీ, పోస్ట్ రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ తదితర సౌకర్యాలు అదనంగా కల్పిస్తారు. పై ఉద్యోగాల భర్తీలో ప్రభుత్వ నియమ నిబంధనలకు అనుకూలంగా రిజర్వేషన్‌లు పాటిస్తారు.

**వయో పరిమితి :** మే 21 నాటికి 30 సంవత్సరాలు మించి ఉండరాదు. ఓబీసీలకు 33 ఏళ్లు, ఎస్సీ-ఎస్టీలకు 35 వికలాంగులకు 40 సంవత్సరాలు.

**వయోపరిమితి:** మే 21 నాటికి 30 సంవత్సరాలు. ఓబీసీలకు 33 ఏళ్లు, ఎస్సీ-ఎస్టీలకు 35, వికలాంగులకు 40 సంవత్సరాలు

దరఖాస్తు విధానం: అసక్తి అర్హత ఉన్న అభ్యర్థులు ఆన్‌లైన్ ద్వారానే దరఖాస్తు చేయాలి. సొంత ఈ-మెయిల్ కలిగి ఉండాలి. దరఖాస్తు ప్రింటవుట్ తీసుకొనే సౌకర్యం ఉన్నచోటు నుంచే అప్లయ్ చేయాలి.

**చివరి తేదీ : మే 21.** రిజిస్ట్రేషన్ స్లిప్ అందేందుకు

**చివరి తేదీ : మే 28,** రాత పరీక్ష : జూన్ 20